# సనత్‌నగర్‌లో హ్యాట్రిక్.. తలసానికి అభినందనలు..



సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న బాపూనగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు హరిసింగ్ జాదవ్.. బస్తీవాసులు.. – అమీర్‌పేట్, డిసెంబర్ 4



ఎమ్మెల్యే తలసానిని సన్మానిస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డి దంపతులు తదితరులు – అమీర్‌పేట్, డిసెంబర్ 4



సనత్‌నగర్ ఎమ్మెల్యేగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ భారీ మెజార్టీ సాధించడంతో అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. సోమవారం సాయంత్రం స్థానిక సత్యం థియేటర్ చౌరస్తాలో ఎన్.శేషుకుమారి పార్టీ శ్రేణులకు, పాదచారులకు స్వీట్లు పంచారు. –అమీర్‌పేట్, డిసెంబర్ 4



ఎమ్మెల్యే తలసానికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలుపుతున్న బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ హేమలత, మహిళా నేతలు

## చిన్నతనం నుంచే..
## కరాటే నేర్చుకోవాలి

కాచిగూడ,డిసెంబర్ 4: ఆత్మరక్షణకు కరాటే ఆయుధంలా పనిచేస్తుందని కరాటే మాస్టర్ సిద్దార్థషా అన్నారు.కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కరాటే బెల్ట్‌లను సాముురాయ్ ప్రొఫెషనల్ కరాటే మాస్టర్ సిద్దార్థషా ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే కరాటేను నేర్చుకోవడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రార్థన మణికంఠ, నాగరాజు,దామోదర్,తదితరులు పాల్గొన్నారు.




పద్మారావునగర్‌లో సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి పవన్‌కుమార్ గౌడ్, తలసాని మహేశ్ యాదవ్, వెంకటేశన్ రాజు తదితరులు

### అసంఘటిత రంగ కార్మికుల
## సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్,డిసెంబర్ 4: అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు.సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ రంగాలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆరోపించారు.ప్రభుత్వ రంగాల్లోని వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు.

## ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి




ఢిల్లీకి తరలివెళ్లిన డీహెచ్‌పీఎస్ నాయకులు

హిమాయత్‌నగర్,డిసెంబర్ 4: దేశ వ్యాప్తంగా విస్తారంగా ఉపాధి కల్పిస్తున్న ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఢిల్లీలో జరిగిన దళిత సమిట్ కార్యక్రమానికి డీహెచ్‌పీఎస్ నాయకులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగ హక్కులపై దాడిని తీవ్రతరం చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న ఎస్సీ,ఎస్టీ జాతీయ,రాష్ట్ర కమిషన్లు పాలకుల చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు ఆరుట్ల రాజ్‌కుమార్, లక్ష్మీపతి,సహదేవ్,డి.రాములు, శ్రీనివాస్, రూపేష్, భరత్, సుదర్శన్,లక్ష్మి,భద్రయ్య,మనోహర్,దినేష్,గణేష్ పాల్గొన్నారు.

# ఆశీర్వదించారు..మరింత అభివృద్ధి చేస్తా

### విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్,డిసెంబర్ 4: ఐదేళ్లుగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంతో తనను నియోజకవర్గ ప్రజలు మూడోసారి తనను గెలిపించారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. సోమవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ డివిజన్‌లోని పలు బస్తీల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఫిలింనగర్‌లోని గౌతమ్‌నగర్ చౌరస్తా, దుర్గాభవానీనగర్, భగత్‌సింగ్ కాలనీ, మాగంటి కాలనీ బస్తీల గుండా శంకర్ విలాస్ చౌరస్తావరకు ర్యాలీ కొనసాగింది. బంజారా మహిళలు సంప్రదాయ నృత్యాలతో దారిపొడవునా ఆకట్టుకున్నారు. డప్పుల దరువుతో పాటు డీజే పాటలకు మహిళలు, యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సంబురాల్లో పాలుపంచుకున్నారు. తనను గెలిపించిన ప్రజలకు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఓపెన్ టాప్ జీపులో నిలబడి అభివాదం చేయడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. అభిమానులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉత్సాహంగా స్టెప్పులు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలు తన మీద చూపిన అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనన్నారు. పేదలకు అండగా నిలబడడంతో పాటు వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు చేర్చామని, అదే సమయంలో ప్రధానమైన సమస్యలను పరిష్కరించలిగామన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. రాత్రీ పగలు అనే తేడాలేకుండా తన విజయం కోసం కష్టపడిన కార్యకర్తలను ఎన్నటికీ మరవబోనన్నారు. ఈ ర్యాలీలో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ, మామిడి నర్సింగరావుతో పాటు వేలాదిమంది కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఫిలింనగర్‌లోని విజయోత్సవ ర్యాలీలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ తదితరులు





ర్యాలీలో భాగంగా నృత్యాలు చేస్తున్న కార్యకర్తలు, అభిమానులు

**PUBLIC NOTICE**

This is to inform the general public that **Y.Nagaraju** is the purchasing Flat No. 104, First Floor, "Swetha Apartments", Built up area 970 Sft, with an undivided share of land admeasuring 39.73 Sq.yds., out of 482.50 Sq.yds., M.No.6-3-596/45/104, Premises No.6-3-596/45, Plot No. 38, Situated at Sri Venkata Ramana Co-operative Housing Society, Khairathabad, Hyderabad, from **G.Prabhakara Rao** who acquired the same vide Registered Deed of Partition no.1363/2012 dated 30-07-2012. The original link Registered Deed of Partition no.1363/2012 dated 30-07-2012 is lost.

Whosoever has found the above mentioned original document and whoever has got any claims or rights over the above mentioned property. Please contact J.Sivanesan,Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.